క్లుప్తంగా

మార్చి17న శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


ఆహ్వాన పత్రిక చూపిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: మార్చి17న చిట్కుల్‌లో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

బీరప్ప జాతరకు ఆహ్వానం

మునిపల్లి(అందోల్): పెద్దలోడి బీరప్ప జాతర మహోత్సవానికి హాజరు కావాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కు పెద్దలోడి మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకటేశం, మాజీ సర్పంచ్ విజయ్‌కుమార్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, బీరప్ప పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణంపై అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు.

ఆడపిల్లలను బాగా చదివించాలి

కంది(సంగారెడ్డి): మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఎంపీపీ సరళ పుల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను బాగా చదివించాలన్నారు. పుట్టిన ఆడపిల్లలకు నూతన వస్త్రాలు, ఒక్కొకరిపేరునా రూ.7,200ల చొప్పునా జమచేయించారు. సామూహిక తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. సాయగౌడ్ 7గురు ఆడపిల్లలకు రూ.5 వేల చొప్పునా అందజేశారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఏపీయం సమత, ఆత్మకమిటీ డైరెక్టర్ఎల్లాగౌడ్, సమాఖ్య అధ్యక్షురాలు కృష్ణవేణి, పాల్గొన్నారు.

కురుమల అభివృద్ధికి కృషి


కాంగ్రెస్ నాయకుడు రాజును సన్మానిస్తున్న కురుమసంఘం నాయకులు

రాయికోడ్(అందోల్): కురుమల అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం గౌరవ అధ్యక్షుడు రాజు కురుమ పేర్కొన్నారు. సింగితం గ్రామంలో సమావేశం నిర్వహించారు. కురుమల సమస్యలు, అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వారు చర్చించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు రాజు కురుమను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఖాంజమాల్‌పూర్ సర్పంచ్ నరేష్, కాంగ్రెస్ నాయకులు విదర్భన్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ నాయకులు విలాస్‌రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం


సంగారెడ్డి మున్సిపాలిటీ: పండ్లు, దుస్తులు పంపిణీ చేస్తున్న తోపాజి అనంత కిషన్


హత్నూర(సంగారెడ్డి): హత్నూరలో అంగన్‌వాడీలను సన్మానించిన దృశ్యం


రామచంద్రాపురం(పటాన్‌చెరు): మున్సిపల్ చైర్ పర్సన్ లలితా సోమిరెడ్డితో మహిళలు


న్యాల్‌కల్(జహీరాబాద్): హద్నూర్‌లో సర్పంచ్‌ను సన్మానిస్తున్న రాజ్‌కుమార్


రామచంద్రాపురం(పటాన్‌చెరు): జీహెచ్ఎంసీ కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్(జహీరాబాద్): చీకుర్తిలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు ఎంపీపీ అధ్యక్షురాలు అంజమ్మను, హద్నూర్‌లో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్ సర్పంచ్ వీరమణిని, మెటల్‌కుంటలో సర్పంచ్ పీటర్ రాజు మహిళలను సన్మానించారు.

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): కోనాపూర్, గొల్లగూడెం గ్రామాల్లో మహిళ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.

పుల్‌కల్(అందోల్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీసీసీబీ మాజీ డైరెక్టర్ ఆర్ రాంచంద్రారెడ్డి తెలిపారు. సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ చిత్ర, గోవర్ధన్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.

హత్నూర(సంగారెడ్డి): మల్కాపూర్‌లో అంగన్‌వాడీ ఆయాలు ఉపాధ్యాయులను సన్మానించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మంగ, మధుర సర్పంచ్ మాధవి పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): ఏపీజీవీ బ్యాంకులో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు మేనేజర్ రాజునాయక్ బహుమతులను అందించారు. వావిలాలలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, సర్పంచ్ సుశాంతిలు, అన్నారంలో సర్పంచ్ మురళి సన్మానించారు.

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్ పారిశుద్ధ్య కార్మికులను శాలువా కప్పి సన్మానించారు. శానిటరీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఎంపీపీ కర్ర చాందీబాయి చౌహాన్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సతీమణి జయశ్రీరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జీ ప్రియాంక సిరిసిల్లాను బార్ అసోసియేషన్ అడ్‌హక్‌కమిటీ సన్మాణించారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: గ్రేడ్ వన్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు నిర్వహించారు. మహిళా కౌన్సిలర్లు బోయిని విజయలక్ష్మి, బలవంతుల పద్మ, లావణ్య, మానెమ్మ, స్వప్న, మాధురి, శ్రీకాంత్, నాయకులు శేకర్, అజ్జు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి కౌన్సిలర్లతో కలిసి కేక్ కట్ చేశారు. వారిని ఘనంగా సన్మానించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు పావని, సరిత, మంజుల, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

బెల్ పరిశ్రమలో

బీహెచ్ఈఎల్‌లో బీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్మిక సంఘం అధ్యక్షుడు మహేశ్, బీఎంఎస్ తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఇన్‌చార్జ్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.


న్యాల్‌కల్(జహీరాబాద్): చీకుర్తిలో ఎంపీపీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

శ్రీ బాలజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులను, సిబ్బందిని సన్మానించారు. రామచంద్రాపురం పట్టణంలోని కానుకుంటలో సైబరాబాద్ హోంగార్డ్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్ జీహెచ్ఎంసి కార్మికులను సన్మానించారు.

వట్‌పల్లి(అందోల్): సర్పంచ్ సురేఖ మహిళ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎస్ఐ అంబర్యా, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్దిరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు అశోక్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి శివాజీరావు, ఏయంసీ డైరెక్టర్ మధు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు, నర్సులు, సిబ్బందిని బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఏయంసీ మాజీ చైర్మెన్ నాగభూషణం, చాపల వెంకటేశం సివిల్ సర్జన్ డాక్టర్ రమేశ్, గొర్రె కాపరుల సంఘం జిల్లా డైరెక్టర్ నవాబు గారి భూమయ్య, మహేశ్ యాదవ్, బిర్ల శంకర్, ఉసా నాగరాజు, కుమ్మరి క్రిష్ణ పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ఝరాసంగం, జీర్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి, సర్పంచ్ రామ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రజినిప్రియ సంతోష్ కుమార్ పాటిల్, వైద్యాధికారి డాక్టర్ రమ్య పాల్గొన్నారు.

సంగారెడ్డి మున్సిపాలిటీ: సంగారెడ్డిలోని నిర్మల అనాథ ఆశ్రమంలో వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు.

పటాన్‌చెరు టౌన్: డిపో మేనేజర్ శ్రీనివాసు ప్రయాణికులు రంగమ్మ, ఆడిరమ్మ సన్మానించారు. అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: సిద్ధార్థ, కృష్ణవేణి, శ్రీమానిక్ ప్రభు, ఆచార్య డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయులను సన్మానించారు.


జిన్నారం(పటాన్‌చెరు): ఏపీజీవీ మహిళలకు బహుమతులు అందిస్తున్న మేనేజర్ రాజు నాయక్


జోగిపేట(అందోల్): జోగిపేటలో డాక్టర్లను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


ఝరాసంగంలో కేక్ కట్ చేస్తున్న జిల్లా వైద్యాధికారి తదితరులు


జహీరాబాద్ టౌన్: సిద్ధార్థ స్కూల్‌లో మాట్లాడుతున్న విద్యార్థులు


సదాశివపేట(సంగారెడ్డి): శాంతినికేతన్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు


సదాశివపేట(సంగారెడ్డి): భవిత జూనియర్ కళాశాలలో అధ్యాపకులకు సన్మానం


సదాశివపేట(సంగారెడ్డి): కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జయమ్మ

లక్ష్యాన్ని చేరుకోవాలి

న్యాల్‌కల్(జహీరాబాద్): పట్టుదలతో కృషి చేస్తే సాధించనిదంటూ ఏది లేదని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ అన్నారు. బుధవారం హద్నూర్, న్యాల్‌కల్ ప్రభుత్వ కళాశాలల్లో ఫేర్‌వేల్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హద్నూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో చదివిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బీఆర్ఎస్ నాయకుడు రాజ్‌కుమార్, అధ్యాపకులు జగదీష్, అర్జున్, విప్లవరెడ్డి, శ్రీనివాస్, యాదగిరి, స్వర్ణలత, సౌందర్య, దేవేందర్‌రెడ్డి, నర్సింహులు, రాములు, మెరాజ్ పాల్గొన్నారు.



హద్నూర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అశోక్

ర్యాకల్‌లో బీరప్ప విగ్రహ ప్రతిష్ఠాపన

నారాయణఖేడ్: ర్యాకల్‌లో బుధవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప విగ్రహ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభాకర్ కురుమ, ఇతర బాధ్యులు అంజన్న, సాయి, గోపాల్, నవనాథ్, సంతోష్, రాజు, తుకారాం, సాయిగొండ హాజరయ్యారు. వారిని గ్రామ కురుమ సంఘం బాధ్యులు శాలువా కప్పి సన్మానించారు. మాజీ సర్పంచ్ అంజయ్య, గ్రామ సంఘం బాధ్యులు పండరి, అంజి, రాజు, రమేష్, నర్సింహులు పాల్గొన్నారు.


కురుమ సంఘం నాయకులను సన్మానిస్తున్న గ్రామస్తులు

జోగిపేట కురుమ సంఘం అధ్యక్షుడిగా బీర్ల శంకర్

జోగిపేట (అందోల్): జోగిపేట పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడిగా బీర్ల శంకర్‌ను ఏకగ్రీవంగా నియమించారు. బుధవారం సంఘం భవన్‌లో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షుడిగా కే.ఆర్. మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా కడల విట్టల్, కార్యదర్శిగా గొల్ల శరత్ బాబు, కోశాధికారిగా కే.ఆర్.రమేశ్, కార్యవర్గ సభ్యులుగా ఆర్. శ్రీశైలం, కే.ఆర్.ప్రభు, ఆర్.శివ కృష్ణ, ఆర్.మల్లేశం, కే.రాములు, బి.దుర్గమ్మలను ఎన్నుకున్నారు. శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎన్నుకున్న వారందరికీ ప్రత్యేకంగా కతజ్ఞత తెలిపారు.


కురుమ సంఘం అధ్యక్షుడు బీర్ల శంకర్

సమస్యల పరిష్కారానికి కృషి

జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు


చీకుర్తిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్(జహీరాబాద్): సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. బుధవారం చీకుర్తిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు అంజమ్మ, మండల అధ్యక్షుడు రవిందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రవికుమార్, బస్వరాజ్‌పాటిల్, భూంరెడ్డి, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఏఈ క్రిష్ణ పాల్గొన్నారు.

ఈడీ నోటీసులు రాజకీయ కుట్రలో భాగమే

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

జోగిపేట(అందోల్): ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు ఇవ్వడం బీజేపీ చేస్తున్న రాజకీయ కుట్రలో భాగమేనని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీ నాయకులను కేంద్రంలోని ప్రభుత్వం సీబీఐ, ఈడీ సంస్థలతో వేధిస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో లిక్కర్ స్కాంతో సంబంధం లేదని కవిత స్పష్టం చేసినా ఉద్దేశపూర్వకంగానే కేంద్రం ఇలాంటి చర్యలకు పూనుకుంటుందన్నారు. ఈడీ నోటీసులతో కవిత కార్యక్రమాలను అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు.

మైత్రి మైదానంలో హోలీ

పటాన్‌చెరు: మైత్రి మైదానంలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో హోలీ సంబరాలు అంబరానంటాయి. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. తేజు ప్రియా పాడిన జానపద గీతాలు ఉత్సాహాన్నింపాయి. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీలో హోలీ జరుపుకున్నారు. కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేశ్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మంగళవారం రాత్రి టేకూర్, ముంగి, హద్నూర్, రుక్మాపూర్, వడ్డి, ఇబ్రహీంపూర్, చినిగెపల్లి, హుమ్నాపూర్‌లో ప్రధాన కూడళ్ల వద్ద కామ దహనం నిర్వహించారు. బుధవారం రంగులు చల్లుకుంటూ పండగ జరుపుకున్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలో హోలీ ఘనంగా నిర్వహించుకున్నారు. ఝరాసంగంతో పాటు వివిధ గ్రామాల్లో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ వేడుకలను నిర్వహించుకున్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మంగళవారం రాత్రి టేకూర్, ముంగి, హద్నూర్, రుక్మాపూర్, వడ్డి, ఇబ్రహీంపూర్, చినిగెపల్లి, హుమ్నాపూర్‌లో ప్రధాన కూడళ్ల వద్ద కామ దహనం నిర్వహించారు. బుధవారం రంగులు చల్లుకుంటూ పండగ జరుపుకున్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం ఎంపీటీసీ సభ్యుడు వెంకటేశంగౌడ్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రంగులు చల్లి ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.


హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


పుల్‌కల్(అందోల్): గొంగ్లూర్‌లో వృద్ధ మహిళలను సన్మానిస్తున్న దృశ్యం


పుల్‌కల్(అందోల్): చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

మహిళలకు సన్మానం

రాయికోడ్(అందోల్): సర్పంచ్‌లు సంగమేశ్వర్ పాటిల్, శ్రీనివాస్‌రెడ్డిలు గ్రామ పంచాయతీలోని మహిళా సభ్యులను, సిబ్బందిని సన్మానించారు. ఉప సర్పంచ్ దుర్గయ్య, వీఆర్ఏ అశోక్, పాల్గొన్నారు.

సదాశివపేట(సంగారెడ్డి): మహిళలు చైతన్య వంతులై అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లోడి జయమ్మ పేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ చైర్ పర్సన్‌తో కేక్ కట్ చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్. కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

టేకూర్‌లో గ్రామ సభ

న్యాల్‌కల్(జహీరాబాద్): టేకూర్‌లో బుధవారం ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్‌కు సంబంధించి గ్రామ సభను సర్పంచ్ అమీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత మూడు సంవత్సరాల్లో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల వివరాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయంతి పాల్గొన్నారు.


గ్రామ సభలో ఉపాధి హామీలో చేపట్టిన పనులను చదువుతున్న సోషల్ ఆడిట్ సిబ్బంది

సంక్షిప్త వార్తలు

◆ **పంచగామ మీదుగా బస్సులు నడపాలని నిరసన**

నారాయణఖేడ్: ఖేడ్ నుంచి జహీరాబాద్‌బాద్, బీదర్‌లకు పంచగామ మీదుగా బస్సులను నడపాలంటూ సామాజిక కార్యకర్త నాయికోటి అమేర్ బుధవారం బస్టాండ్ ఆవరణలో ప్లకార్డు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.

◆ **బకాయి వేతనాలు చెల్లించాలి**

కంది(సంగారెడ్డి): ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సిములు డిమాండ్ చేశారు. బుధవారం యెర్దనూర్‌లో ఉపాధి హామీ కూలీలతో ఆయన మాట్లాడుతూ గత ఆరువారాలుగా కూలి డబ్బులు చెల్లించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీ డబ్బుల కోసం ఎంపీడీవో కార్యాలయం, పోస్ట్ ఆఫీస్, బ్యాంకులచుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శంకరయ్య, సంగీత పాల్గొన్నారు.

◆ **10న బస్‌పాసు ప్రత్యేక క్యాంప్**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలో బస్టాండ్‌లోని బస్ పాస్ సెంటర్లో దివ్యాంగుల సౌకర్యార్థం ×బస్‌పాస్‌ల ప్రత్యేక క్యాంప్× ను 10న ఉదయం 10 గంటలకు నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నారని టీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక పాస్ ఫొటో, సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, ఐడీ కార్డు తీసుకొని రూ.50లతో బస్సు పాస్ కౌంటర్‌లో సంప్రదించాలని కోరారు.

◆ **మైసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన**

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లో బుధవారం మైసమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహరాజ్ ఆశ్రమం నుంచి అమ్మవారి విగ్రహాన్ని న్యాల్‌కల్‌కు తీసుకొచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో వేద మంత్రోచ్ఛరణల మధ్య సరస్వతీ హోమం నిర్వహించారు.

◆ **మేదరి సంఘం అభివృద్ధికి సాయం**

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో ఆయా గ్రామాల్లోని మేదరి సంఘాన్ని అభివృద్ధి చేసేందుకు చిట్కుల్ సర్పంచ్ నీలం మధు రూ.20వేల సాయాన్ని బుధవారం అందజేశారు. మేదరి సంఘం నాయకులు నీలం మధుకు కృతజ్ఞతలు చెప్పారు.

◆ **బసవేశ్వర మందిరంలో పరీక్షలపై అవగాహన**

సదాశివపేట(సంగారెడ్డి): పది, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు పట్టణంలోని ఎడ్లబజార్ బసవేశ్వర మందిరంలో పరీక్షలపై అవగాహన కల్పించనున్నట్టు పతంజలి యోగా శిక్షకుడు మహేందర్‌కర్ శివకుమార్ పేర్కొన్నారు. గురువారం ఉదయం 9.30 గంటల నుంచి 11.30వరకు పరీక్షలకు ఏలా ప్రిపేర్ కావాలి, ఒత్తిడినుంచి ఏలా దూరం కావాలి, యోగా, మెమోరి, లాంగ్‌టర్మ్ గోల్స్ గురించి అవగాహన కల్పిస్తారని దీన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు.

◆ **జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యేలు**

జహీరాబాద్ టౌన్: డీఆర్‌యూసీసీ రైల్వే బోర్డు సభ్యుడు, బీఆర్ఎస్ నాయకులు షేక్ ఫరీద్ జన్మదినం పురస్కరించుకుని ఎంపీ. బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం వారు జహీరాబాద్‌లో శాలువా కప్పి సన్మానించారు. రఫీక్, గౌస్, సయ్యద్ మోహియొద్దీన్, విజయ్‌కుమార్, మోతిరాం, యూనూస్, ఇజ్రాయిల్ బాబీ, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

◆ **అవకాశాలను అందిపుచ్చుకోవాలి**

నర్సాపూర్: వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థాయికి చేరాలని వైపర్ ఫార్మసీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం ఫార్మసీ కాలేజీలో ఉమెన్స్‌డే కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు ముందుకెళుతున్నారన్నారు. హెచ్‌ఓడీలు వనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

◆ **ప్రభుత్వసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

శివ్వంపేట(నర్సాపూర్): పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, కల్లూరి వెంకటేష్, వీరేష్, మహేందర్‌రెడ్డి, బిక్షపతి, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

◆ **నేడు శివలింగ మహరాజ్ రాక**

నారాయణఖేడ్: ఖేడ్ మండలం చాప్టా(కె)కు చెందిన ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ఆలయ ప్రధాన పూజారిగా పనిచేస్తున్న శివలింగ మహరాజ్ గురువారం ఉదయం 8గంటలకు ఖేడ్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయానికి రానున్నారని ఆలయకమిటీ బాధ్యులు తెలిపారు.